120321

Hall Ticket Number

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |

Q.B. No.

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | | |

Booklet Code : **A**

**Marks : 100**
**Time : 120 minutes**

**JL-212-PED-TEL**

A

..............................................
*Signature of the Candidate*

..............................................
*Signature of the Invigilator*

*Total No. of Questions : 100]* *[Total No. of Printed Pages : 24*

**అభ్యర్థికి సూచనలు**

**(జవాబులు పూరించే ముందు దిగువ సూచనలను జాగ్రత్తగా చదవండి)**

1. ఈ ప్రశ్న పత్రముతో పాటుగా OMR జవాబు పత్రము విడిగా ఇవ్వబడును. జవాబులను గుర్తించటానికి మరియు అవసరమైన వివరాలను పొందుపరచడానికి దయచేసి OMR జవాబు పత్రము మీద ఇవ్వబడిన సూచనలను చదువుకొని పాటించండి.
2. అభ్యర్థి తనకు యిచ్చిన **'OMR జవాబు పత్రము** మీద **ముద్రించిన ప్రశ్న పత్రపు కోడ్'** మరియు **'ప్రశ్న పత్రపు కోడ్ (Booklet Code)' ఒకటే అయినదో లేదో సరిచూసుకొనవలెను.**
3. ప్రశ్న పత్రమును పేపరు సీలు చించి తెరిచిన వెంటనే మీరు సరి చూసుకోవలసినవి: (i) ప్రతి పేజి మీద ఒకే బుక్‌లెట్ కోడ్ (A/B/C/D), (ii) ప్రశ్నల వరుస సంఖ్య (1-100), (iii) పేజీల సంఖ్య మరియు, (iv) సరైన ప్రింటింగ్. ఏదైనా లోపము ఉన్నచో, పరీక్ష ప్రారంభించిన ఐదు నిమిషాల లోపల దయచేసి ఇన్విజిలేటర్‌కు తెలియపరచి అదే బుక్‌లెట్ కోడ్ గల మరొక ప్రశ్నాపత్రమును అడిగి తీసుకొనవలెను.
4. ఎలక్ట్రానిక్ పరికరాలు – సెల్‌ఫోన్, క్యాలిక్యులేటర్, వాచీలు మరియు మేథమెటికల్/Log Tables వంటివి పరీక్షహాలు లోనికి అనుమతించబడవు.
5. **ఏ ప్రశ్నకైనమూ ఇచ్చిన సమాధానము తప్పు అయినచో అట్టి ప్రతి ప్రశ్నకు 1/4 మార్కు పొందిన మార్కుల నుండి తగ్గించబడును (1/4 Negative mark).** ఏదైన ప్రశ్నకు జవాబును గుర్తించక ఆ సంబంధిత సర్కిల్‌ను ఖాళీగా ఉంచినచో ఆ ప్రశ్నకు Negative మార్కు ఉండదు.
6. ప్రశ్నా పత్రములోని సంబంధిత ప్రశ్న సంఖ్యకు సరైన జవాబునకు అనుగుణంగా OMR పత్రములోని అందుకు తగిన (1)/ (2)/ (3)/ (4) సర్కిల్‌ను పూర్తిగా నీలం లేదా నలుపు రంగు బాల్ పాయింట్ పెన్నుతో పూరించాలి. ఒకటి కంటే ఎక్కువ సర్కిల్స్‌ని పూరించినచో అట్టి ప్రశ్న నిరాకరించబడును మరియు దీనిని తప్పు సమాధానముగా పరిగణిస్తారు.
7. ఎట్టి పరిస్థితులలోను ఒకసారి ఇచ్చిన సమాధానము **మార్చుట నిషేధము.**
8. చిత్తుపనిని ప్రశ్నా పత్రములో ప్రత్యేకముగా ఇచ్చిన స్థలమునందు మాత్రమే చేయవలెను.
9. **పరీక్ష హాలు నుంచి బయటకు వెళ్ళునపుడు OMR జవాబు పత్రము మరియు ప్రశ్నాపత్రం బుక్‌లెట్‌ను ఇన్విజిలేటర్‌కు ఇచ్చి వెళ్ళాలి.** లేనిచో క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

1. సరళ ఆదర్శవాదం
   (1) బ్రిటీషు లిబరల్ పార్టీ ఆసక్తుల మేరకు 18వ శతాబ్దంలో జనించింది.
   (2) కర్మాగార పెత్తందారీ వ్యవస్థకు అత్యవసర ప్రతిస్పందనగా వృద్ధి చెందింది.
   (3) సోషలిజం, కంజర్వేటిజం మధ్య రాజీమార్గం.
   (4) ఒక చిరకాల వ్యవస్థగా వ్యక్తిస్వేచ్ఛను సూచించేది.

2. కొంతమంది చరిత్రకారుల వాదన మేరకు 1450-1750 మధ్యకాలంలో యూరోపియన్ ప్రాధాన్యతకు కారణం ఐరోపాయేతర ఆవిష్కారాలే. ఈ క్రింది సాంకేతికాభివృద్ధి చరిత్ర సత్యాన్ని బలపరుస్తోంది.
   (1) అయస్కాంత సూచి (The compass)
   (2) పట్టునేత (Silk weaving)
   (3) ఆవిరిశక్తి (Steam power)
   (4) గుఱ్ఱపునాడా (The stirrup)

3. జ్ఞానం, సామర్థ్యాలు, మరియు దృక్పథాలు చరిత్ర అధ్యయనం ద్వారా కలుగుతాయన్నది క్రింది దానికి కూడా వర్తిస్తుంది.
   (1) విద్యారంగ చరిత్ర
   (2) మానవీయ శాస్త్రాలు
   (3) సామాజిక విజ్ఞాన శాస్త్రాలు
   (4) జ్ఞాన సంబంధ అన్ని రంగాలు

4. 'విద్య అనేది స్వతంత్ర రంగం కాదు, కాని రాజకీయాలు, అందరి చరిత్ర, తత్త్వశాస్త్రం, మనోవిజ్ఞానశాస్త్రం మరియు సామాజికశాస్త్రం వినియోగం కల్గి ఉంటాయి' అన్న విద్యాతత్త్వవేత్త :
   (1) ఆర్.ఎస్. పీటర్స్
   (2) జాన్ డ్యూయీ
   (3) ఇమ్మాన్యుయేల్ కాంట్
   (4) జీన్-జాక్స్ రూసో

5. 19వ శతాబ్దంలో మిక్కిలి ప్రాధాన్యత సంతరించుకున్న నార్మల్ స్కూల్ ఉద్యమం క్రింది వారి శిక్షణకు సంబంధించినది :
   (1) ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయులు
   (2) మిడిల్ స్కూల్ ఉపాధ్యాయులు
   (3) హయ్యర్ సెకండరీ స్కూల్ ఉపాధ్యాయులు
   (4) వివిధ పాఠశాలోపాధ్యాయులు

6. నార్మల్ స్కూల్ విద్యాప్రణాళిక (Curriculum) మిక్కిలి స్వల్పంగాను, *(i)* పిల్లల మానసిక, నైతిక వికాసం, *(ii)* బోధనా సూత్రాలు, పద్ధతులు మరియు *(iii)* సాధారణ పాఠశాల సబ్జెక్టుల సమీక్ష; భాషలు, మరియు
   (1) అంకగణితం మరియు బీజగణితం
   (2) రేఖాగణితం, బీజగణితం, అంకగణితం
   (3) భూగోళం మరియు రేఖాగణితం
   (4) రేఖాగణితం, బీజగణితం, అంకగణితం మరియు భూగోళం

7. ఉపాధ్యాయ శిక్షణలో బోధనా కళ కంటూ బోధనా విభాగం (Department of Pedagogy) ని మొదటిసారిగా ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయం :
   (1) ఆక్స్‌ఫోర్డు విశ్వవిద్యాలయం, యు.కె.
   (2) లండన్ విశ్వవిద్యాలయం, యు.కె.
   (3) ఐయోవా విశ్వవిద్యాలయం, అమెరికా సంయుక్త రాష్ట్రాలు
   (4) హంబోల్ట్ విశ్వవిద్యాలయం, జర్మనీ

8. .............. సలహాల మేరకు M.A. డిగ్రీ ఇన్ ఎడ్యుకేషన్ కొన్ని విశ్వవిద్యాలయాల్లో ప్రవేశపెట్టబడింది. అవి : అలీగఢ్, కురుక్షేత్ర, కాన్పూర్ ... మరి కొన్నింటిలో.
   (1) యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కమీషన్
   (2) సెకండరీ విద్యా కమీషన్
   (3) కొఠారీ విద్యా కమీషన్
   (4) టాటా ఎండోమెంట్ ఫర్ ద హయ్యర్ ఎడ్యుకేషన్ ఆఫ్ ఇండియన్స్

9. సరళీకృత x వృత్తి విద్యా విషయంలో ప్రగతి శీల విద్యావేత్తల దృక్పథం :
   (1) అధ్యయనాన్ని బలహీనపరచే వృత్తిభారము.
   (2) సరళకళల సబ్జెక్టు వృత్తిశిక్షణకు దారిచూపడం.
   (3) వృత్తి మరియు సరళీకృత విద్యలను విడదీయరాదు.
   (4) అన్ని సబ్జెక్టులు వృత్తి సంబంధ లంకెను కల్గియుండాలి.

10. "మన విద్యలో విప్లవాత్మక మార్పు రావాలి. మెదడుకు చేతులతో సంబంధం కల్గించాలి. నేనొక కవినైతే, చేతివ్రేళ్ళు ఐదింటిపై కవిత రాసేవాడిని. ఎవరైతే చేతులకు శిక్షణ ఇవ్వరో, సాధారణ విద్యామార్గంలో నడుస్తూ జీవితంలో సంగీతానికి దూరమౌతున్నారు" - అని చెప్పినవారు :
   (1) మహాత్మాగాంధీ
   (2) రవీంద్రనాథ్ టాగూర్
   (3) శ్రీ అరబిందో
   (4) మేరియా మాంటిస్సోరి

11. ఒక సమాజంలోని వ్యక్తులు ఒకే విధమైన ప్రమాణాలను పంచుకుంటారో, దానికి ఉపయోగించే పదం ..........

(1) నీతి వ్యవస్థ (Moral system)

(2) విలువల వ్యవస్థ (Value system)

(3) నైతిక విధానం (Ethical system)

(4) సాధనా వ్యవస్థ (Instrumental system)

12. వృత్తిపరమైన విద్యా ఉద్దేశ్యం :

(1) సాధారణ జ్ఞానంతో బాటు విద్యార్థులను ఒక వృత్తికై సిద్ధపరచడం.

(2) సరళీకృత విద్యను వృత్తివిద్యగా మార్చడం.

(3) సాధారణ విద్య కంటే వృత్తి విద్యకు ప్రాధాన్యత నివ్వడం.

(4) సరళీకృత విద్యను ఉద్యోగాధారితంగా చేయడం (Job-oriented)

13. అంతర్గత విలువ (Intrinsic value) అనగా ..........

(1) పని యొక్క అనుషంశిక విలువ

(2) పని యొక్క సౌందర్యానుభూతిని మదింపుచేయడం

(3) పని యొక్క దేశభక్తి మదింపు

(4) పని యొక్క మత సంబంధ విలువ

14. 'జ్ఞానం' అనేది ఒక రకమే కాని విధానం కాదని, ఆధునిక వర్గీకరణలో రకం (Category) అనేది ఈ పదంతో జతచేయబడింది ............

(1) జ్ఞప్తికి తెచ్చుకోవడం (remembering)

(2) పునశ్చరణ చేసుకోవడం (recall)

(3) గుర్తింపు (recognition)

(4) చైతన్యం (awareness)

15. నిరూపించు, అనుసరించు, వివరించు, స్పష్టీకరించు, ప్రదర్శించు, ప్రక్షేపించు వంటి క్రియలు బ్లూమ్స్ వర్గీకరణ స్థాయిని ప్రతిపాదిస్తే =

(1) జ్ఞానం (Knowledge)

(2) అర్థగ్రహణ (Comprehension)

(3) వినియోగం (Application)

(4) సమ్మేళనము (Synthesis)

16. అభ్యసనా లక్ష్యం ప్రవచనం (statement) లో ఒక క్రియతో బాటు .................. ఉంటుంది.

(1) ఒక కర్మ (an object)

(2) ఒక కార్యం (a deed)

(3) ఒక చర్య (an action)

(4) ఒక భంగిమ (a feat)

17. 20, 21 వ శతాబ్దంలో 'కళ' (art) నిర్వచనం ప్రాథమికంగా విలువ తరిగిన భావన లేక ఆలోచన ఏది?

(1) సాంకేతిక నైపుణ్యం (technical skill)

(2) అందం/సౌందర్యం (beauty)

(3) కళాకారుల వ్యవస్థ (artist agency)

(4) అపహారం (abstraction)

18. 'కళ' యొక్క వస్తు సంబంధ విలువ దీనిని సూచిస్తోంది.

(1) దాని భౌతికవాదం (its materialism)

(2) దాని మాధ్యమాల విలువ (value of its media)

(3) దాని ఖరీదైన ఉత్పత్తి (expensive production)

(4) కళాకారునికి చెల్లించే పారితోషికం (amount paid to artist)

19. జీన్ పియాజే ననుసరించి బాలలు ఈ దశలో చేరేనాటికి ఊహం ప్రతిపాదితులు కారు.

(1) ఇంద్రియ చాలక దశ (Sensorimotor stage)

(2) పూర్వ ప్రచాలక దశ (Preoperational stage)

(3) నియత చాలక దశ (Formal operational stage)

(4) మూర్త ప్రచాలక దశ (Concrete operational stage)

20. జీన్ పియాజే ప్రకారం, బాలలు అమూర్త తర్కాన్ని, సకారణ నైపుణ్యాన్ని ఈ దశలో పెంపొందించుకుంటారు.

(1) ఇంద్రియ చాలక దశ

(2) పూర్వ ప్రచాలక దశ

(3) నియత చాలక దశ

(4) మూర్త ప్రచాలక దశ

21. కోహెల్‌బర్గ్ సిద్ధాంతంలో నైతికాభివృద్ధికి ఆస్కారం లేని దశ ఏది?

(1) వ్యక్తుల మధ్య సంబంధాలు

(2) వ్యక్తివాదం

(3) సామాజిక ఒప్పందం & సామాజిక హక్కులు

(4) విశ్వసూత్రాలు

22. శాస్త్రీయ నిబంధనలో నిర్నిబంధిత ఉద్దీపనకు ఒక నేర్చుకోని, సొంత ప్రతిచర్య

(1) నిర్నిబంధిత ఉద్దీపన

(2) నిబంధిత ఉద్దీపన

(3) నిర్నిబంధిత ప్రతిస్పందన

(4) నిబంధిత ప్రతిస్పందన

23. ప్రవర్తనా సన్నివేశాల ద్వారా ప్రతిఫలించే అభ్యసనం ..........

(1) తొలగిన నిబంధన (extinguished conditioning)

(2) కార్యక్రమాయుత నిబంధన (operant conditioning)

(3) శాస్త్రీయ నిబంధన (classical conditioning)

(4) ధనాత్మక నిబంధన (positive conditioning)

24. ప్రతిస్పందన వెనువెంటనే ధనాత్మక రీ ఇన్‌ఫోర్స్‌మెంటు లభించనిచో అభ్యసనం నెమ్మదిగా సాగుతుంది. ఈ సూత్రాన్ని యిలా అంటారు ..........

(1) రీ ఇన్‌ఫోర్స్‌మెంటు ఆలస్యమగుట (delay of reinforcement)

(2) అంతరించి పోవుట (extinction)

(3) నిబంధిత ప్రతిస్పందన (conditioned response)

(4) అనుగుణ్యత (consistency)

25. సుల్తాన్‌తో కొహ్లర్ పరిశోధన ఏ అభ్యసనా దృక్పథాన్ని బలపరుస్తుంది?

(1) అంతర్దృష్టి అభ్యసనం (insight learning)

(2) దాగిన అభ్యసనం (latent learning)

(3) స్థల అభ్యసనం (place learning)

(4) మోడలింగ్ (modeling)

26. అంతర్ దృష్టితో అభ్యసించడం అనేది ......... యొక్క లక్షణం.

(1) గుప్త అభ్యసనం (latent learning)

(2) స్థల అభ్యసనం (place learning)

(3) అభ్యసనా సెట్స్ (learning sets)

(4) మోడలింగ్ (modeling)

27. నిరంతరంగా అందించే రీఇన్‌ఫోర్స్‌మెంట్ కంటే వైవిధ్య షెడ్యూలు ప్రకారం అందించే రీఇన్‌ఫోర్స్‌మెంటును తొలగించడం కష్టమౌతుంది. దీన్ని ఇలా అంటారు :

(1) పాక్షిక రీఇన్‌ఫోర్స్‌మెంట్ ఫలితం

(2) ఒక అంతరించే షెడ్యూలు

(3) రూపుదిద్దడం

(4) నిబంధనా తొలగింపు

28. శిశు అభివృద్ధిలో, క్రింది వారిలో ఒక మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞుడు ప్రజలు ఎదుర్కొనే ఒక సంఘర్షణ మలుపు త్రిప్పుతుందన్నారు. అతని దృక్పథంలో ఈ సంఘర్షణలు మానసిక గుణాత్మకాభివృద్ధికి కేంద్రమవడం లేదా పరిమాణాత్మక అభివృద్ధి విఫలమౌతుంది. ఈ సమయంలో వ్యక్తిగత పెరుగుదల బాగున్నా వైఫల్యానికి కూడా అవకాశముంటుంది.

(1) ఫ్రాయిడ్

(2) పియాజే

(3) ఎరిక్‌సన్

(4) వైగోట్‌స్కీ

29. 10 మాసాల లోపు శిశువుల ఆశించిన స్థాయి అభివృద్ధికై రూపొందే విద్యా ప్రణాళికలో ఉపాధ్యాయుడు అందించవలసినవి :

(1) ఆరుబయట ఆటల్లో పరిగెత్తే బొమ్మలు

(2) కదలికలతో సంగీతాన్నిచ్చే ఊయలలు

(3) అనేకమంది బాలలు కూర్చునే బగ్గీలు

(4) మెత్తని చాపలు మరియు దొర్లడానికి, ఎక్కడానికి, పట్టీలు కొట్టడానికి బ్లాకులు

30. "Ideology and Curriculum" పుస్తక రచయిత ఎవరు?

(1) మైఖేల్ యాపిల్

(2) కార్ల్ మన్‌హీమ్

(3) హిల్డా టాబా

(4) జాన్ డ్యూయీ

31. .......... ప్రకారం పై అధికారులు కాకుండా ఉపాధ్యాయుడే విద్యా ప్రణాళికను రూపొందించుకోవాలి.

(1) హిల్డా టాబా

(2) రాల్ఫ్ టైలర్

(3) ఫ్రాంక్లిన్ బాబిట్

(4) విలియం కిల్‌ప్యాట్రిక్

32. పశ్చిమ దేశాల మిడీవియల్ అధ్యయనాల్లో నాలుగు సబ్జెక్టుల్లో చేర్చబడినవి :

(1) తర్కం, వ్యాకరణం, సంగీతం, అంకగణితం

(2) తత్త్వశాస్త్రం, తర్కం, అంకగణితం, వ్యాకరణం

(3) సంగీతం, అంకగణితం, రేఖాగణితం, ఖగోళశాస్త్రం

(4) తర్కం, ఖగోళశాస్త్రం, అంకగణితం, వ్యాకరణం

33. .............. ప్రకారం విద్యా ప్రణాళిక లక్ష్యాల సమితితో వివేకంతో కూడిన కృత్యాల కార్యక్రమంగాను భావిస్తే దానితో బాలలు ఈ విద్యాగమ్యాలు సాధించవచ్చు.

(1) పాల్ హర్స్ట్

(2) జాన్ డ్యూయీ

(3) రాల్ఫ్ టైలర్

(4) హిల్డా టాబా

34. విద్యా ప్రణాళికా నిర్వహణ, అమలు తీరుతెన్నుల్లో ఆదర్శమూలాలు జ్ఞానార్జనలో అధ్యయనం చేసే అవసరముంది. ఆదర్శవాదం ఆదర్శాల, విలువల ఉత్పత్తి విధానంలో ఆధిపత్య జట్టు సామాజిక జీవితంలోను, వీటిని సమాజంలో అమలు చేసే హక్కు కల్గి ఉంటుంది. ఇది ఒక ఆధిపత్య గ్రూపు దాని భావాలను విస్తరింపడంలో బలాన్ని ఉపయోగిస్తుంది. ఈ ప్రవచనాలు క్రింద చూపిన సిద్ధాంతకారులు, విద్యావేత్తలకు సంబంధించినవి.

(1) మైఖేల్ W. యాపిల్

(2) హోవార్డ్ గార్డనర్

(3) డేనియల్ గోల్‌మన్

(4) కార్ల్ మాన్‌హీమ్

35. శిశువికాసంలో బ్రాన్‌ఫెన్ బ్రేనర్స్ పర్యావరణాధారిత సిద్ధాంతం పూర్వ బాల్యదశ బోధనకు క్రింది అంశంపై కేంద్రీకరించేలా ఉపయోగపడుతుంది.

(1) శిశువు మరియు కుటుంబ సన్నివేశాలు

(2) విద్యా సంబంధ సన్నివేశంలో శిశువు మరియు కుటుంబం

(3) సమాజంలో విద్యాసంబంధ సన్నివేశం

(4) శిశువు యొక్క జీవ సంబంధ, సామాజిక–ఆర్థిక మరియు సామాజిక సాంస్కృతిక సన్నివేశం

36. సహకారాభ్యసన అనుభవాలు ఎలిమెంటరీ విద్యార్థులకు గుణాత్మకం, ప్రభావాత్మకం అయిన వ్యూహమేది?

(1) జట్టు కృత్యాలకై విద్యార్థులు తామే తమ జట్టు సభ్యుల నెన్నుకోవడాన్ని అనుమతించడం.

(2) విద్యార్థులకు సూటిగా బోధించడం మరియు జట్టు నైపుణ్య విధానాల్లో మార్గదర్శిత అనుభవం కల్పించడం.

(3) విద్యార్థులు పరస్పరం బాగా ఒకరినొకరు తెలుసుకునేవరకు జట్టు కృత్యాన్ని వాయిదా వేయడం.

(4) విద్యార్థులకు వారి జట్టు కృత్యానికి గ్రేడు నిచ్చుటకు బదులుగా వాచికాత్మక పరిపుష్టి (feedback) నివ్వడం.

37. ప్రబోధాత్మ బోధనా రీతి (didactic teaching style) శిశుకేంద్ర బోధనకు వ్యతిరేకమైనదని ఎలా వివరిస్తావు?

(1) ఉపాధ్యాయుడు అభ్యసనానుభవాన్ని సూచించగా, విద్యార్థి స్తబ్దంగా ఉండడం.

(2) విద్యార్థియే అభ్యసనానుభవాన్ని సూచించగా, ఉపాధ్యాయుడు సదుపాయాలందించడం.

(3) సదుపాయాలు లేకున్నా విద్యార్థి తమకు తామే బోధిస్తారు.

(4) అభ్యసనానుభవం 'ఆన్‌లైన్' గా సాగడం.

38. ఒక సెకండ్ గ్రేడు ఉపాధ్యాయుడు పాఠశాల నూతన సంవత్సరం ప్రారంభం కాగానే తన తరగతి లోని విద్యార్థుల తల్లిదండ్రులు/సంరక్షకులతో ఒక సమావేశమేర్పరచేందుకు పథకం రచించుకొంటాడు. ఈ సమావేశంలో ఉపాధ్యాయుడు తన తరగతి విద్యార్థుల విస్తృత గమ్యాలను, ఆకాంక్షలను చర్చిస్తాడు. ఈ సమావేశాల్లో ఆ ఉపాధ్యాయుడు తల్లిదండ్రులు/సంరక్షకులతో అదనంగా పంచుకునే క్రింద సూచించబడిన ఏ విషయాలు సకారాత్మక సమాచారానికి, భాగస్వామ్యానికి సహాయపడతాయి?

(1) తల్లిదండ్రుల/సంరక్షకులను రానున్న విద్యా సంవత్సరంలో బాలల అభ్యసనం, వికాసం గురించి, ఇతర సంబంధిత అంశాల గురించి ప్రోత్సహిస్తూ ...

(2) ప్రతి సబ్జెక్టులో సెకండ్ గ్రేడు విద్యా ప్రణాళికకు సంబంధించి తల్లిదండ్రులకు/సంరక్షకులతో సుదీర్ఘ సమీక్ష జరిపి పాఠ్యాంశాల గురించి సంబంధిత ప్రశ్నలడుగుతూ ...

(3) తల్లిదండ్రులు/సంరక్షకుల నుండి ఇంటివద్ద సమస్యాత్మక సందర్భాలను, శిశు అభ్యసనానికి, పాఠశాలలో సాధనపై ప్రభావం చూపే అంశాలను ఆహ్వానిస్తూ ...

(4) తల్లిదండ్రులు/సంరక్షకులతో ఉపాధ్యాయుడు తన వ్యక్తిగత మరియు విద్యా సంబంధ నేపథ్యం మరియు వృత్తిపరమైన పరిచయ పత్రాలకు సంబంధించిన సమాచారం పంచుకుంటూ ...

**39.** లెవ్ వైగోట్స్కీ రూపొందించిన సిద్ధాంత చట్రం ప్రకారం, చిన్నారి బాలల జ్ఞానాత్మక వికాసంపై క్రింది ఏ కారకాలు తీవ్ర ప్రభావం చూపుతాయి?

(1) ఘర్షణాత్మక ఆలోచనలు అసమతౌల్యం మరియు మార్పును ప్రేరేపించడాన్ని ఆటంకపరచడం.

(2) శిశు జీవితంలో కీలక వ్యక్తుల నుండి సకారాత్మక పరిపుష్టి .

(3) బాల్యమంతటా అనువంశిక క్రమాయుత లక్షణాలు క్రమంగా విచ్చుకుంటాయి.

(4) పెద్దలతో లేక ఉత్తమ జట్టు వారితో సంభాషణలు మరియు ప్రతిచర్యలు.

**40.** ఒక ఎలిమెంటరీ ఉపాధ్యాయుడు విద్యార్థి అభ్యసనాన్ని ప్రోత్సహించేందుకు నిలుపుబద్దం (scaffolding) ను ఉపయోగించాలనుకున్నాడు. ఈ వ్యూహానికి ఉత్తమ నమూనా ఏది?

(1) చేపట్టనున్న ప్రకల్పన (project) ను సాధించేందుకు వైయక్తిక గమ్యాల గుర్తింపులో విద్యార్థులను ప్రోత్సహించడం.

(2) తరగతి గది సైన్సు ప్రయోగాల్లో డేటాను రికార్డు చేసేందుకు వీలుగా ముందుగానే వివిధ అంశాలు రాసిన ఫార్మలను విద్యార్థులకివ్వడం.

(3) ఈ మధ్య పూర్తి చేసిన పాఠ్యాంశాలపై విద్యార్థులతో వారం వారీగా భూగోళ శాస్త్ర విద్యార్థులతో సమీక్ష జరపడం.

(4) విద్యార్థుల విపరీతాత్మక పేరాలపై దోషాలను గుర్తించడం, మరియు వారితో ఆ పేరాలను సరిచేసి రాయించడం.

**41.** ఒక నూతన పాఠ్య విభాగానికి ఒక ఉపాధ్యాయుడు పాఠ్య పథకాలను సిద్ధం చేస్తున్నాడు. క్రింది వాటిలో ఏ ప్రశ్నను ముందుగా భావిస్తే ఆ ఉపాధ్యాయుడు ఆ పాఠాల ప్రభావాన్ని వృద్ధిపరచవచ్చు?

(1) విద్యార్థుల సాధనను, విభాగ లక్ష్యాలపరంగా, మూల్యాంకనం చేయడంలో ఉత్తమమైన, మిక్కిలి సమర్థత గల మార్గమేది?

(2) ఏ విభాగ కృత్యాలు వైయక్తికంగాను, జట్లలోను ఉత్తమంగా పూర్తి చేశారు?

(3) ఏ విభాగ పాఠ్యాంశంనకు సంబంధించి విద్యార్థుల నేపథ్యజ్ఞానం మరియు అనుభవం కల్గియున్నారు?

(4) ఏయే విధాలుగా ఎంచుకున్న విభాగం జిల్లా విద్యా ప్రణాళికా సబ్జెక్టులు దోహదం చేస్తున్నాయి?

42. క్రింది సందర్భాల్లో వృత్తిపరమైన అభ్యాసం పెంపొందించడంలో ప్రతిస్పందన మరియు స్వీయమదింపుకు ఉపాధ్యాయుడు ఉపయోగించే సన్నివేశాలేవి?

(1) బోధనకు ముందే ఉపాధ్యాయుడు తోటి ఉపాధ్యాయునితో తన పాఠ్య పథకాలను సమీక్షించుకొని కృత్యాలు, వస్తువులపై సూచనలు పొందాలి.

(2) అనుభవజ్ఞుడైన ఉపాధ్యాయునితో ఉపాధ్యాయుడు కలిసి విద్యార్థులకు సవాలుగానున్న విషయాంశాలపై సహబోధన (co-teaching) చేపట్టాలి.

(3) ఉపాధ్యాయుడు తన బోధనా వీడియో టేపులను అనుభవజ్ఞులైన వారిచే సమీక్షించుకుని తన బోధనా బలాలను, బలహీనతలను, సవాళ్ళను తెలుసుకోవాలి.

(4) విభాగానికి సంబంధించిన అధ్యక్షులకు ఉపాధ్యాయుడు తన బోధనా కాలానికి సంబంధించిన సమగ్ర వివరణతో కూడిన కృత్యాల జాబితాను రూపొందించుకోవాలి.

43. విద్యా ప్రణాళికా రూపశిల్పి వ్యక్తిగత విద్యావిలువల సిద్ధాంతానికి లోబడి తాను :

(1) విద్యార్థులు గాని, వారి తల్లిదండ్రులుగాని ఆసక్తి చూపని విద్యా ప్రణాళికను ఏ సబ్జెక్టులోనైనా చేర్చడంలో ఒత్తిడి చేయడు.

(2) విద్యార్థుల, వారి తల్లిదండ్రుల ఆసక్తులను విద్యాప్రణాళికలో చేర్చే సబ్జెక్టును తృణీకరిస్తాడు (Disregard).

(3) విద్యార్థి అవసరాల దృష్ట్యా అంతర్గత విలువల సాధనకై ఆయా విషయ అధ్యయనాన్ని అమలు చేస్తాడు.

(4) విషయాత్మక (content) అంశాలపై బోధనా పద్ధతుల కంటే జాగ్రత్త వహిస్తాడు.

44. ఆ క్రీడలో ఒక అనుకరణ మరియు క్రీడ వైవిధ్యం చూపుతాయి.

(1) పాత్రపోషణ అవసరమౌతుంది.

(2) వాస్తవిక నమూనాపై ఆధారపడియుండడం.

(3) అభ్యాసకుని చురుకైన భాగస్వామ్యం అవసరం.

(4) నిర్ణీత నియమానుసారం గమ్యసాధనలో లీనమవడం.

45. ఒక ఉపాధ్యాయుడు అభ్యాసకుల అభ్యసనా ఫలితాలను (learning outcomes) వారు కృత్యాలలో పాల్గొనునప్పుడు, తర్వాత మదింపులోను నమోదు చేస్తాడు. ఈ రకమైన మదింపు విధానాన్ని ఇలా అంటారు.

(1) Portfolio assessment

(2) Story line

(3) Project work

(4) Formative assessment

46. విద్యార్థులు అభ్యసించడంలోను, విషయాంశాన్ని సంపూర్ణావగాహన (mastery) పొందడంలోను, వారు అంతర్గతంగా ఉన్ముఖులవడానికి దోహదపడే విషయం

(1) తమ విషయ అవగాహనను సమీప భవిష్యత్తుల్లో పరీక్షింపబడి తెలుసుకునేందుకు

(2) తాము చేసే పని ఆసక్తిదాయకంగా తమ సొంత జీవితాలకు అన్వయిస్తుందని నమ్మడం.

(3) వారియొక్క ప్రదర్శన సాటివారితో అదే కృత్యాల్లో దర్శించగల్గడం.

(4) తాము సకారాత్మక పరిపుష్టిని బోధనా లక్ష్యాల సాధనలో ఎదురుచూడడం.

47. అభ్యసనం మరియు బోధనా ......... ను గుణాత్మక విద్యా హామీకై బోధనా రూపాన్ని విధానాత్మక వికాసం కోసం స్పష్టీకరణల నుపయోగించడం.

(1) విధానం (process)

(2) స్వల్ప సోపానాలు (small steps)

(3) సిద్ధాంతం (theory)

(4) సాంకేతికత (technology)

48. బోధనా నమూనా (Instructional design) అనేదాన్ని ఇలా కూడా అర్థం చేసుకుంటారు.

(1) బోధనా విధానాల డిజైన్

(2) కార్యక్రమాయుత బోధన

(3) కరికులార్ డిజైన్

(4) ట్యూటరింగ్ డిజైన్

49. క్రింది వాటిలో ఒకటి ఆధునిక discipline కు చెంది, ఇతర వాటి నుండి ప్రయోగాత్మక అభ్యసనం, జ్ఞానాత్మక సైకాలజీ, ప్రతిచర్యా డిజైన్, వినియోగదారుని అనుభవాల డిజైన్ మరియు డిజైన్ గురించి ఆలోచించడం.

(1) బోధనా సాంకేతిక

(2) అభ్యసనానుభవ డిజైన్

(3) ఆధునిక సాంకేతిక శాస్త్ర డిజైన్

(4) విద్యాసమాచారం మరియు సాంకేతికత

50. రాబర్ట్ గాగ్నె (Gagne) 1965లో ప్రతిపాదించిన "బోధనారూప నమూనా" (Instruction Design Model) దీనికి చెందినది.

(1) మూడు దశలకు చెందిన బోధన

(2) త్రిగుణాత్మక బోధన

(3) బోధనలోని నవ దశలు

(4) నవ గుణాత్మక బోధన

51. కాల్బ్ (Kolb) ప్రకారం ప్రయోగాత్మక అభ్యసనము అనేది కేవలము దీనికి చెందిన వ్యక్తిగతమైన ప్రత్యక్ష అనుభవ విధానం

(1) అర్థ బోధక విధానము (meaning-making process)

(2) లక్ష్యాలు మరియు విద్యా ప్రణాళిక (objectives and curriculum)

(3) మూల్యాంకనము మరియు మదింపు

(4) పెంపొందుతున్న అభ్యసన వనరులు

52. ప్రాథమికోన్నత ఉపాధ్యాయుడు క్రమబద్ధంగా తరగతి సమావేశాలు విద్యార్థులతో నిర్వహిస్తాడు. విద్యార్థుల వ్యక్తిగతమైన యత్నాలను గుర్తించడానికి లేక సహాధ్యాయుని (classmate) సాధన లేక కష్టసాధ్యమైన వాటిలో సహాయంగా నిలిచిన సహాధ్యాయునికి కృతజ్ఞతలు చెప్పడానికి లేక సవాలును ఎదుర్కొనే సమావేశాలను ప్రారంభిస్తాడు. ఎటువంటి ఫలితాల కొరకు ప్రారంభ తరగతి సమావేశాలను నిర్వహిస్తారు?

(1) అభ్యసన వాతావరణాన్ని పెంపొందించడానికి ఉపయోగపడుతుంది.

(2) విద్యార్థులు తమ సొంత ప్రవర్తనను స్వీయ పర్యవేక్షణకై ప్రోత్సహించును.

(3) తరగతి సమాజాన్ని నిర్మించడానికి తోడ్పాటు అందించడం.

(4) విద్యార్థుల ఉన్నత అభ్యసన ఆకాంక్షలను ప్రవచించేందుకు.

53. ఒక నూతన ఉపాధ్యాయుని తాను బోధించుచున్న అనేక పాఠాలను పరిశీలించి వాటిపై అతని అభిప్రాయాలను తెలుపుమని తనతో పనిచేయుచున్న మెంటార్ (mentor) ను కోరుతుంది. ఇట్టి పరిశీలనలు ఎక్కువగా ప్రయోజనాలను కలిగించాలంటే, అట్టి నూతన ఉపాధ్యాయుడు దిగువ ఇవ్వబడ్డ వానిలో చేపట్టదగిన చర్యలు ఏవి?

(1) ఆమె మెంటార్ సూచనల మేరకు వివిధ చర్యల ద్వారా ప్రాధాన్యత చూపవలసిన అంశాలు.

(2) పై పరిశీలనాంశాల ఫలితాలను, ధ్యేయాన్ని విద్యార్థులకు ముందే వివరించడం.

(3) మెంటార్‌తో తన విద్యార్థుల యొక్క ప్రస్తుత సాధనాస్థాయిలు, ఆసక్తులు మరియు ప్రవర్తనా రీతులను క్లుప్తంగా అందజేయడం.

(4) మెంటార్ అతని ప్రస్తుత విద్యాతత్వమును మరియు అభ్యసనము గూర్చి వివరించడం.

54. ఒక ఉపాధ్యాయుడు ఒక కొత్త యూనిట్ సంబంధి పాఠాలను బోధించుటకు ప్రణాళికను సిద్ధం చేసుకొన్నాడు. ఈ క్రింది ఏ ప్రశ్నల ఆధారంగా ఉపాధ్యాయుడు ఆ పాఠాలలో ప్రభావం చూపగల అంశాలను గూర్చి మొదట తెలుసుకుంటాడు.

(1) యూనిట్ లక్ష్యాల సాధనలో విద్యార్థుల మూల్యాంకనాన్ని ప్రభావవంతం చేయు సరియైన విధానం ఏది?

(2) వ్యక్తిగతంగా ఏ యూనిట్ కృత్యాలు చక్కగా పూర్తి చేయబడ్డాయి మరియు సమూహంలో ఏ కృత్యాలు చక్కగా చేయబడ్డాయి?

(3) యూనిట్ విషయానికి చెందిన పూర్వజ్ఞానము మరియు అనుభవము విద్యార్థులకు కలదా?

(4) ఏ విధంగా ఈ విషయానికి చెందిన భాగములో జిల్లా విద్యాప్రణాళిక గమ్యాలకు ఈ యూనిట్ ఉపకరిస్తుంది?

55. ఒక OER అనేది ఇతరులతో కలుపబడింది. ఇది దీనికి ఉదాహరణ :
   (1) తిరిగి ఉపయోగించడం (Reuse)
   (2) తిరిగి కలపడం (Remix)
   (3) మార్పు చేయడం (revise)
   (4) మిగుల్చు (retain)

56. OER కు ఒక ప్రత్యేక గుణాత్మక క్రైటీరియన్ అస్యూరెన్స్ :
   (1) అది దానియొక్క బహిర్గత అనుమతిని విశదంగా ప్రదర్శించబడిందా?
   (2) ఒరిజనల్‌కు నీవు లంకె లేదా యాక్సెస్ నేర్పరచగలవా?
   (3) అంతర్జాలంలో అది సులభంగా కనుగొనబడుతుందా?
   (4) ఇచ్చినవన్నీ

57. OER ను మూల్యాంకనం చేస్తున్నప్పుడు కింది వాటిలో దేనిని నిర్ధారించే అవసరముంది?
   (1) అనుమతి అడిగేందుకు వివరాలు తెలుసుకోవడం.
   (2) OER అనేది విద్యాప్రణాళిక ప్రమాణాలకు సంబంధించినది.
   (3) తగిన విషయాధారిత అంశం.
   (4) OER అనేది మదింపు అవకాశాలను కలుపుతుంది.

58. మేథో ఆస్తి హక్కులు దీనికి సంబంధించినది :
   (1) ఒక సంస్థ లేదా వ్యవస్థలోని ఉద్యోగులచే అభివృద్ధి చేయబడిన వనరులు ఈ హక్కును కలిగి ఉండడం.
   (2) ఏదైనా సంస్థకు నిధులందించిన దానికే ఈ ఆస్తి సొంతం.
   (3) ఏకీకృత ఆలోచన అనేది హక్కులతో అనుసంధానించబడింది.
   (4) మూడవ పార్టీ యాజమాన్యము కింద నీవు నిరూపించుకోవాలి.

59. డ్రాగన్ (Dragon) దీనికి ఉదాహరణ.
   (1) కంప్యూటర్‌తో మాట్లాడడం ద్వారా ఆపరేట్ చేయగలిగే మాటలను గుర్తించే సాఫ్ట్‌వేర్ (Speech recognition software).
   (2) గణితానికి సంబంధించిన సమస్యలను సాధించడంలో విద్యార్థులకు తోడ్పడే "మాట్లాడే క్యాలికులేటర్స్" (Talking calculators).
   (3) మౌఖిక భాషను లిఖిత రూపంలోకి మార్చే మాటలను గుర్తించే వ్యవస్థ (Speech recognition system).
   (4) మైండ్ మ్యాపింగ్/ఔట్‌లైనింగ్ సాఫ్ట్‌వేర్ (Mind mapping/outlining software).

60. ఈ క్రింది వానిలో ఒక విశ్వవిద్యాలయం ఉపాధ్యాయులకు ఉపయోగపడే వివిధ కోర్సులను అందిస్తూ వుంది. ఈ కోర్సులకు రిజిస్ట్రేషన్ ఉచితం. ఈ విశ్వవిద్యాలయం ద్వారా విద్యా విభాగంలో అందించబడే అత్యంత ప్రఖ్యాతి గాంచిన కోర్సు "Learning to teach : becoming a reflective practitioner" ను http://www.open.edu/openlearn/education ద్వారా ఆక్సెస్ చేయవచ్చు. ఆ విశ్వవిద్యాలయం ఏది?

(1) Open University, London
(2) IGNOU, New Delhi
(3) MIT, Boston
(4) Commonwealth of Learning, Canada

61. క్రింది వానిలో వనరులను అన్వేషించడానికి తోడ్పడే అత్యుత్తమమైనవేది?

(1) LCD projector
(2) Interactive Board
(3) Language Laboratory
(4) Internet

62. ఒక వినియోగదారుడు తన సామర్థ్యాలను (abilities) మరియు వేదికలను (platforms) తన స్వంత అభివ్యక్తీకరణ (self-reflection) కోసం సమకూర్చుకొని (assembled) నిర్వహించే (managed) ఎలక్ట్రానిక్ సాక్ష్యాల (evidence) సేకరణ

(1) E-mail
(2) e-portfolio
(3) Wikipedia
(4) Programmed learning

63. కార్యక్రమయుక్త బోధన (programmed instruction) లో చిన్న విభాగాలను ఇలా పిలుస్తారు.

(1) Prompts
(2) Frames
(3) Cues
(4) Primes

64. "ఏ విషయ అధ్యయనానికైనా ఒకే ఒక్క పుస్తకాన్ని నిర్దేశించకూడదు. అందుకు బదులుగా నిర్ధారించబడిన స్థాయిలకు ఉపయోగపడే విధంగా తగినన్ని పుస్తకాలను సిఫార్సు చేసి, పాఠశాలలకు పుస్తకాలను ఎంపిక చేసుకునే స్వేచ్ఛనివ్వాలి" అని ఇందులో పేర్కొనబడింది :

(1) సెకండరీ విద్యా కమిషన్ - 1952 (The Secondary Education Commission, 1952).
(2) కొఠారీ విద్యా కమిషన్ - 64–66 (The Kothari Education Commission, 64-66).
(3) జాతీయ విద్యా విధానం, 1986 (National Policy on Education, 1986).
(4) భారరహిత అధ్యయన నివేదిక, 1993 (Learning without Burden Report, 1993).

65. విద్యార్థి యొక్క నిష్పాదనను (performance) ముందుగానే నిర్ధారింపబడిన స్థాయికి అనుగుణంగా కొలవడానికి రూపొందించబడిన నికష (Test)

(1) క్రైటీరియన్-రెఫరెన్స్‌డ్ టెస్ట్ (Criterion-referenced test)

(2) నార్మ్-రెఫరెన్స్‌డ్ టెస్ట్ (Norm-referenced test)

(3) సాధనా నికష (Achievement test)

(4) నిర్ధారణా నికష (Diagnostic test)

66. ఒక నికష (test) లోని గణన (score) యొక్క సంక్షిప్తత (precision) ను నిర్ధారించడానికి మనకు తెలియవలసినది :

(1) మనం నికషను ఏ ఉద్దేశ్యంతో ఉపయోగిస్తున్నామో దాని విశ్వసనీయత (reliability)

(2) నికష యొక్క గణనల స్టాండర్డ్ డీవియేషన్ (standard deviation)

(3) నికష యొక్క గణనల అంకమధ్యమము (Mean) మరియు ప్రామాణిక విచలనము (standard deviation)

(4) నికషను దేనికి ఉపయోగిస్తున్నామో దాని విశ్వసనీయత (reliability) మరియు గణనల అంకమధ్యమము (Mean)

67. నికష (Test) యొక్క అంతర్గత నిలకడ (Internal consistency) ఉన్నతంగా ఉండాలంటే .....

(1) కొలవదగిన నిర్మాణము (construct) యొక్క వివిధ అంశాలకు సంబంధించిన నికషాంశాలు ఉండాలి.

(2) నికషలో వివిధ నిర్మాణాలకు (constructs) సంబంధించిన నికషాంశాలు ఉండాలి.

(3) ప్రతి నికషాంశము వివిధ రంగాల నుంచి తీసుకోబడాలి.

(4) అన్ని అంశాలు సమానంగా ఉండాలి.

68. ఒక 'హై కోఎఫిషియంట్ ఆల్ఫా' దీన్ని సూచిస్తుంది :

(1) ఉన్నత సార్వత్రీకరణ/సాధారణీకరణ గల నికష (test)

(2) నికషపై సాధించిన స్కోరు నిలకడగా నుండడం.

(3) అధిక అంతర్గత అనుగుణ్యత (internal consistency)

(4) ఈ నికష ఒకే కారకాన్ని కల్గి ఉంటుంది.

69. నికష యొక్క విశ్వసనీయత (Reliability) :

(1) స్కోరుల అవధి పెరిగితే నికషలో మార్పు మిక్కిలి స్వల్పం మరియు మొదటి శాంపిల్ స్కోరుకు సంబంధించినది.

(2) నికష యొక్క మార్పులేని లక్షణం.

(3) ఒక నికషా నిర్వహణ నుండి మరోదానికి మారడం.

(4) శాంపిల్ లేదా నికష సగటు స్కోరును బట్టి భిన్నంగా ఉంటుంది.

70. మదింపు ఉపకరణం (device) యొక్క విశ్వసనీయత హద్దులకు లోబడి మెరుగుపరచుటలో

(1) దాని దైర్ఘ్యాన్ని పెంచడం (ఉదా॥ చాలా అంశాలనుపయోగించడం)

(2) దాని నిర్వహణా సమయాన్ని తగ్గించడం

(3) మదింపుదారు నిర్ణయం మేరకు చేర్పులకవకాశం

(4) మదింపుదారు నిర్ణయం మేరకు భర్తీ చేయడం

71. క్రైటీరియన్ సంబంధిత సప్రమాణత (validity) క్రింది వాటిలో ఏది?

(1) ఆవర్త సాక్ష్యం (Recurrent evidence)

(2) ముందే చెప్పగల సాక్ష్యం (Predictive evidence)

(3) అంతర్గత అనుగుణ్యత (Internal consistency)

(4) ఆవర్త సాక్ష్యం మరియు ముందే చెప్పగల సాక్ష్యం

72. నికష అనేది ఒకేఒక దాన్ని మదింపు చేసేదైతే :

(1) మొత్తం స్కోరుతో అంశాల అనుగుణ్యత.

(2) మొత్తం స్కోరుతో అంశాల అనుగుణ్యతాలేమి.

(3) ఇతర అదే మాపనాలతో నికష అనుగుణ్యతాలేమి.

(4) విశ్వసనీయతా ఆల్టర్‌నేటివ్ రూపముండాలి.

73. ఒక 'క్రైటీరియన్ రెఫరెన్సు నికష' సమాచారాన్ని అందజేయడంలో ఎలా ఉపయోగపడుతుందంటే

(1) ఒక విద్యార్థి సాధన (performance) ను తోటివారితో ఎలా పోల్చవచ్చు.

(2) సమస్యా సాధనా వ్యూహాలను విద్యార్థి అనుసరించడం.

(3) ప్రత్యేకాభ్యసనా లక్ష్యాలను విద్యార్థి సాధించిన స్థాయి.

(4) వైఖరికి సంబంధించిన కారకాలు విద్యార్థి అభ్యసనాన్ని ప్రభావితం చేయడం.

74. విద్యార్థులు తాము సాధించిన ప్రత్యేక నైపుణ్యాల, సామర్థ్యాల ద్వారా చేయడం, ఏదైనా ఉత్పత్తి చేయడానికి సంబంధించిన ప్రదర్శనా మదింపు అవసరం.

(1) అంత్య మదింపు (Summative assessment)

(2) అధికారిక మదింపు (Authentic assessment)

(3) సాధనా మదింపు (Performance assessment)

(4) ఫార్మేటివ్ మదింపు (Formative assessment)

75. అత్యధిక పరిశోధనల ప్రకారం, అభ్యసనా వైకల్యాలలో అత్యధికంగా కనిపించే క్లిష్టతా రంగం :

(1) నేత్ర–కర సమన్వయం (Eye-hand coordination)

(2) గణితం

(3) పఠనం

(4) మౌఖిక భాష (oral language)

76. అభ్యసన వైకల్యం గల కొంతమంది పిల్లలలో, వ్యక్తి యొక్క సామాజిక మరియు ఉద్వేగ వికాసంలో అత్యధికంగా అవరోధం కలిగించే ఇబ్బంది క్రింది వానిలో ఏది?

(1) స్మృతి పథం (memory) నుంచి ముఖ్యమైన సమాచారాన్ని జ్ఞప్తికి తెచ్చుకోలేక పోవడం.

(2) ముఖ్యమైన పత్రాలను (papers), వస్తువులను (objects) తప్పుడు స్థానాల్లో పెట్టడం (misplacing)

(3) ఇతరుల భాషను, ప్రవర్తను తప్పుగా వ్యాఖ్యానించడం.

(4) ఒక కృత్యం నుండి మరో కృత్యానికి మారడాన్ని నిరోధించడం.

77. ఒక విద్యార్థి నిర్దేశాలను (directions) అనుసరించడం (following) లో మరియు భావనలను అవగాహన చేసుకోవడంలో ఇబ్బంది పడుతున్నాడు. ఈ ఇబ్బందులు విద్యార్థిలో .......... ఉండవచ్చునని సూచిస్తున్నాయి.

(1) స్వీకర భాషా రుగ్మత (Receptive language disorder)

(2) ధారాళతకు సంబంధించిన భావప్రసార రుగ్మత (Communication disorder related to fluency)

(3) వ్యక్తీకరణ భాషా రుగ్మత (Expressive language disorder)

(4) ఉచ్చారణకు సంబంధించిన భావప్రసార రుగ్మత (Communication disorder related to articulation)

78. వైకల్యాలు కల విద్యార్థుల తల్లిదండ్రులతో చేసే సహకారంలో ప్రత్యేక విద్యాబోధకుడు (Special education teacher) కి ఈ నైతిక బాధ్యత (ethical responsibility) ఉంటుంది.

(1) విద్యార్థి యొక్క సానుకూల అంశాలకు (positive aspects) అధిక ప్రాధాన్యత నివ్వాలి (Emphasize).

(2) ప్రత్యేక విద్యా చట్టం (Special education law) ప్రకారం వారి పిల్లల హక్కుల గురించి తల్లిదండ్రులకు సలహాలనివ్వాలి.

(3) తల్లిదండ్రులతో చేసిన ప్రతి సమావేశానికి (Contact) సంబంధించిన లిఖిత రికార్డు (Written record) ను నిర్వహించాలి.

(4) తమ పిల్లల తరగతి గది పనికి సంబంధించిన రిప్రెజెంటేటివ్ శాంపిల్ (Representative sample) ను తల్లిదండ్రులకు అందించాలి.

79. క్రమశిక్షణా పద్ధతులను వినియోగించేటప్పుడు, ప్రత్యేక బోధకులు క్రింది అంశాన్ని నిర్ధారించుకోవడం అత్యవసరం :

(1) క్రమశిక్షణా చర్యను చేపట్టే ముందు విద్యార్థులకు వారి హక్కులను తెలియపరచాలి.

(2) ఇతర పద్ధతులను అనేకసార్లు వినియోగించినా కూడా ఫలితం కనిపించకపోతేనే దండన (corporal punishment) కు పాల్పడాలి.

(3) తాను చేస్తున్న కృత్యానికి సాక్ష్యంగా ఎల్లప్పుడో మరొక ఉపాధ్యాయుని సమక్షంలో మాత్రమే జరపాలి.

(4) విద్యార్థుల మౌలిక మానవహక్కుల ఉదాత్తత (dignity) ను కించపరచేదేమీ చేయరాదు.

**80.** ఆటిజమ్ (Autism) తో మాట్లాడలేకుండా ఉన్న విద్యార్థి పాఠశాలలో తరచుగా కేకలు వేసే సన్నివేశాలు (screaming episodes) ప్రదర్శిస్తూ ఉంటాడు. ఈ ప్రవర్తనకు ప్రతిగా అతని ఉపాధ్యాయుడు ఇలా చేయడం చాలా అవసరం .....

(1) ఈ ప్రవర్తన ఆమోద యోగ్యం కాదు కాబట్టి ఇట్టి ప్రవర్తనను వెంటనే మానుకోవాలని స్పష్టమైన మాటలలో విద్యార్థికి తెలపాలి.

(2) ఇటువంటి సన్నివేశాలను వ్యక్తీకరణ ప్రయత్నాలు (Communication attempts) గా పరిగణించి వాటిని అర్థం చేసుకునే ప్రయత్నాలు చేయాలి.

(3) విద్యార్థితో ప్రవర్తనా ఒప్పందాన్ని పెంపొందించుకుని ఇటువంటి సన్నివేశంతో కూడిన సంఘటనలు తగ్గేవిధంగా చూడాలి.

(4) విద్యార్థి తగిన సాంఘిక నైపుణ్యాలు నేర్చుకునే వరకు ఇటువంటి ప్రవర్తనను అదుపు చేసుకోలేకపోవచ్చునని ఉపాధ్యాయుడు గుర్తించాలి.

**81.** సంపూర్ణ అభ్యసన బోధన (whole-language instruction) ను, నేరుగా బోధించడం (direct instruction) తో జోడించినప్పుడు క్రింది సందర్భంలో, అభ్యసన వైకల్యాలు గల విద్యార్థులు సాధారణంగా, అత్యధికంగా లాభపడతారు :

(1) శ్రవణం ద్వారా అవగాహన

(2) ధ్వనులు మరియు శబ్దాల గుర్తింపు

(3) దృశ్య–చాలక అనుసంధానము

(4) దృశ్య–ధారణ

**82.** అభ్యసన వైకల్యాలు కల్గి, అల్ప సమయ స్మరణకు లోనయ్యే విద్యార్థులు తరచుగా అనుభవించే అభ్యసనా సమస్యలను ఈ క్రింది వానిలో ఏ సైద్ధాంతిక వివరణ అత్యుత్తమంగా తెలుపుతుంది?

(1) సమాచారం యొక్క అసమర్థ ప్రాసెసింగ్ (Inefficient processing) మరియు ఆరంభ ఎన్‌కోడింగ్ (Initial encoding)

(2) దీర్ఘకాలిక స్మరణకు అసమర్థ సమాచార బదిలీ

(3) చురుకైన స్మరణ (Working memory) వినియోగంలో ఇబ్బందులు

(4) ఒక సన్నివేశం నుండి మరొకదానికి సాధారణీకరించడంలో ఇబ్బందులు

**83.** సాధారణ టీవీ రిమోట్ కంట్రోల్ (common TV remote control) లో ఉపయోగించబడే తరంగాలు క్రిందివానిలో ఏవి?

(1) రేడియో తరంగాలు (Radio waves)

(2) లేజర్‌లు (Lasers)

(3) పరారుణ తరంగాలు (Infrared waves)

(4) అల్ట్రాసోనిక్ తరంగాలు (Ultrasonic waves)

**84.** అన్ని రకాల పరిమిత మంటలను (Confined fires) సమర్థవంతంగా ఆర్పే సురక్షితమైన వాయువేది?

(1) నైట్రోజన్ డై ఆక్సైడ్ (Nitrogen dioxide)

(2) కార్బన్ డై ఆక్సైడ్ (Carbon dioxide)

(3) సల్ఫర్ డై ఆక్సైడ్ (Sulphur dioxide)

(4) నైట్రస్ ఆక్సైడ్ (Nitrous oxide)

85. లేజర్ (Laser) గురించి క్రింది వానిలో ఏ వక్తవ్యం సరియైనది కాదు?

(1) వివిధ తరంగ దైర్ఘ్యాల అతినీలలోహిత (ultraviolet), పరారుణ (infrared) కిరణాల తీవ్రమైన కాంతి పుంజాల (beams of light) వికిరణాన్ని (radiation) ఉత్పత్తి చేసే ప్రక్రియ

(2) వజ్రంలో కూడా లేజర్ పుంజము (Laser beam) రంధ్రాన్ని చేయగలదు.

(3) వివిధ రకాల లేజర్లు కెంపు (ruby crystal) మొదలగు ఘన పదార్థాల నుంచి, అర్థవాహక పదార్థాల నుంచి (semi conducting materials), ద్రవాలు, వాయువుల నుంచి రూపొందించబడ్డాయి.

(4) లేజర్‌లో అన్ని కిరణాలు ఫేస్ (phase) లో పయనిస్తాయి.

86. ఫోటోస్టాట్ మెషిన్ (Photostat machine) యొక్క డ్రమ్ము (drum) ఈ క్రింది వానిలో ఏ మూలకంతో తయారు చేయబడుతుంది?

(1) అల్యూమినియం (Aluminium)
(2) సెలీనియం (Selenium)
(3) బేరియం (Barium)
(4) సీసియం (Caesium)

87. ఒక శిశువు ప్రజ్ఞా లబ్ధి (IQ) 100, అంటే దీని అర్థం ఏమిటి?

(1) శిశువు నిష్పాదన (performance) సగటు కంటే తక్కువ.

(2) శిశువు నిష్పాదన (performance) సగటు కంటే ఎక్కువ.

(3) శిశువు మానసిక వయస్సు, అతని నిజమైన వయస్సుతో సమానం.

(4) శిశువు నిష్పాదన (performance) మెరుగు పడదు.

88. పెరుగు తోడుకోవడానికి ఉపయోగపడే బాక్టీరియా ఏది?

(1) ల్యాక్టిక్ ఆసిడ్ బాక్టీరియా (Lactic acid bacteria)

(2) ల్యాక్టోబాసిల్లస్ ఆసిడోఫిల్లస్ (Lactobacillus Acidophillus)

(3) ల్యాక్టోబాసిల్లస్ ఆరియస్

(4) బాసిల్లస్ రాడిసికోలా

89. నేలలో ఉండే, క్రింది వానిలోని ఏ బాక్టీరియా, నేలపై వర్షం పడినప్పుడు ప్రత్యేకమైన వాసనను కలిగిస్తుంది?

(1) స్ట్రెప్టోమైసిటీస్ (Streptomycetes)

(2) స్టాఫిమైసిట్స్ (Staphymycetes)

(3) డిప్లోమైసిట్స్ (Diplomycetes)

(4) మైక్రోకొక్కస్ (Micrococcus)

90. తేనె పంచదార (cane sugar) కన్నా, కార్న్ సిరప్ (corn syrup) కన్నా తీయగా ఉంటుంది. ఇందుకు క్రిందివానిలోని ఏ కర్బన చక్కెర కారణం అవుతుంది?

(1) డెక్స్ట్రోస్ (Dextrose)
(2) లెవ్యులోస్ (Levulose)
(3) సూక్రోస్ (Sucrose)
(4) ఫ్రక్టోస్ (Fructose)

91. బోధనా సంస్థల (Institutions) వ్యాపార సరళిని అణగతొక్కి మార్చివేయగల సామర్థ్యమున్న బోధనాభ్యసన నమూనాకు ప్రాతినిధ్యం వహించేది .....

(1) మాట్లాడడం, సుద్దముక్కతో రాయడం (Talk and chalk)

(2) విస్తృత సార్వత్రిక ఆన్‌లైన్ కోర్సు (Massive open online course)

(3) సంస్థ ఆధారిత కోర్సులు (Institution-based courses)

(4) ముఖాముఖి పద్ధతి (Face-to-face method)

92. ముఖాముఖి మరియు ఆన్‌లైన్ అభ్యసనలు రెండు ఒకదాని వలన మరొకటి మెరుగు పడే ఒక రూపాత్మక ఉపగమము (design approach) .....

(1) సమ్మిళిత అభ్యసనము (Blended learning)

(2) ఈ-లెర్నింగ్ (E-learning)

(3) ఈ-ట్యూటరింగ్ (E-tutoring)

(4) వెబినార్ (Webinar)

93. సమయ సద్వినియోగం కోసం, కూర్చుని భుజించే బదులు పరుగెడుతూ భోంచేయడం, ఒక సమయ నిర్వహణ మెలుకువ .....

(1) స్నాకింగ్ (Snacking)

(2) స్నాగ్గింగ్ (Snagging)

(3) గ్రీసింగ్ (Greasing)

(4) గ్రేజింగ్ (Grazing)

94. నైతికత అనబడేది మానవుల లేదా సంస్థల ప్రవర్తనను శాసించే ............... ల సమితి (set).

(1) నియమాలు (Principles )

(2) ప్రమాణాలు (Standards)

(3) ప్రమాణాల నియమాలు (Principles of standards)

(4) ఏవీ కావు (None of the given)

95. నైతిక. అనైతిక ప్రవర్తనలను నిర్ధారించేవి :

(1) వ్యక్తి

(2) సంస్కృతి

(3) వ్యక్తి మరియు సంస్కృతి రెండూ

(4) వ్యక్తి కాదు, సంస్కృతి కాదు.

**96.** .............. ను అనుసరించి VIII వ తరగతి వరకు పబ్లిక్ పరీక్షలు నిర్వహించకుండుట తప్పనిసరి కాబట్టి పాఠశాల విద్యకు సంబంధించిన వారంతా, ముఖ్యంగా ఉపాధ్యాయులు నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని (CCE) సవ్యంగా అర్థం చేసుకుని అర్థవంతంగా వినియోగిస్తూ ప్రతి శిశువు అవగాహన పొంది ముందుకు సాగేట్లుగా చూడడం అత్యవసరం.

(1) విద్యాహక్కు చట్టం (RTE Act)

(2) సి.బి.యస్.సి. బోర్డు (CBSE Board)

(3) ఎన్.సి.ఇ.ఆర్.టి. (NCERT)

(4) ఎన్.సి.ఎఫ్. - 2005 (NCF-2005)

**97.** ఆర్.టి.ఐ. చట్టం యొక్క ఏ సెక్షన్ "సమాచారాన్ని బహిరంగ పరచడం నుండి మినహాయింపుకు" సంబంధించినది?

(1) సెక్షన్ 8 (Section 8)

(2) సెక్షన్ 9 (Section 9)

(3) సెక్షన్ 11 (Section 11)

(4) సెక్షన్ 7 (Section 7)

**98.** సెకండరీ మరియు హయ్యర్ సెకండరీ విద్యా సెస్సు (cess) సందర్భంలో MUSK దేనిని తెలుపుతుంది?

(1) Madhyamik and Uttar Shiksha Kosh.

(2) Madhyamik and Uchchtar Shiksha Kosh.

(3) Madhyamik and Unnati Shiksha Kosh.

(4) Madhyam and Uchchtar Shiksha Kosh.

**99.** సమావేశాన్ని నిర్వహిస్తున్నప్పుడు కమిటీ సభ్యులందరిని కేంద్రీకృతం గానూ (focused), ఉత్పాదకాత్మకం గానూ (productive) ఉంచడానికి పాఠశాల నాయకుడు క్రిందివానిలో ఉపయోగించదగ్గ అత్యుత్తమ మార్గమేది?

(1) కమిటీ సభ్యులకు సమావేశానికి ముందుగానే ఎజెండాను అందించడం.

(2) సూటిగా మార్గదర్శనం చేసే ప్రశ్నల (direct leading questions) ఆధారంగా సమావేశాన్ని రూపొందించడం.

(3) ఎజెండాలోని ప్రతి అంశాన్ని చర్చించడానికి నిర్ధారిత సమయాన్ని కేటాయించడం.

(4) ప్రశ్నలను, సూచనలను (comments), మరియు చర్చలను నిర్వహించడానికి మౌలిక నియమాలను రూపొందించడం.

**100.** పక్కాగా రూపుదిద్దబడిన మిషన్ స్టేట్‌మెంట్ .....

(1) సంస్థ యొక్క నిర్దిష్టమైన నిష్పాదనా లక్ష్యాలను (performance objectives) నిర్వచిస్తుంది.

(2) ఏ నిర్వాహణాధికారి ఏ కృత్యాలకు బాధ్యుడో స్పష్టంగా తెలియపరుస్తుంది.

(3) ఉద్దేశ్యం వైపుకు మార్గదర్శనం చేస్తుంది.

(4) సంస్థ ఏ మౌలిక నియమాలపై ఆధారపడి ఉందో నిర్వచిస్తుంది.

---

(Space for Rough Work)

(Space for Rough Work)